## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా  పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పనికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష  నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము  విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 8    సంచిక: 10  హైదరాబాద్   2010  ఫిబ్రవరి    పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com**   **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# మండపేటలో ప్రేమిక సహవాస్

తూర్పు గోదావరి జిల్లాలోని మెహెర్ మండపేటలో అవతార్ మెహెర్‌బాబా 2.3.1954లో తన దివ్య పాదములను మోపి స్థానిక ప్రజానీకానికి దర్శన భాగ్యము కలిగించారు. ఆ సందర్భముగా మార్చి 7, ఆదివారం, మెహెర్ సెంటరు నందు ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేయడమైందని శ్రీ ఎం. పనసన్న, సెంటర్ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెరస్థాన్ 47వ వార్షికోత్సవం

### ఫిబ్రవరి 29 ఉ.8 గంటల నుండి

మెహెరస్థాన్, కొవ్వూరు– 47వ వార్షికోత్సవం సందర్భంగా బాబా ప్రేమిక సహవాస్ ఫిబ్రవరి 28 ఆదివారం ఉ.8 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు శ్రీ పనసన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ బి.రామక్రిష్ణయ్య, హైదరాబాద్, ముఖ్య వక్తలుగా శ్రీ ప్రశాంత ఆహిర్, పూనే, శ్రీ కోడూరి ప్రసాద్, కొవ్వూరు, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మల్లిక్ & పార్టీ , శ్రీ సి. వై. చింతామణి, విజయనగరం వారిచే బాబా భజనలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# ముటుకూరు సెంటర్



ముటుకూరు గ్రామంలో చేపట్టిన బాబా సెంటర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. ప్రారంభోత్సవానికి తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ సెంటర్ భవన నిర్మాణ పనులకు బాబా ప్రేమికులు ప్రేమతో విరాళాలు పంపి సహకరించాలని కార్య నిర్వాహకులు శ్రీ యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, దుర్గిమండలం గుంటూరు జిల్లా – 522 612, కోరుతున్నారు. విరాళాలను బ్యాంకు ఆన్‌లైన్ అకౌంట్ నెం.11546058867 ద్వారా పంపవచ్చని ఆయన తెలిపారు.





# బాబా సందేశం

**All talk about the Path and the Goal is a lantern carried by a blind man. A blind man needs a staff in his hand; the seeker needs his hand in God-Man's.**

**ఆధ్యాత్మిక మార్గము, లక్ష్య సాధన గురించి వల్లెవేసే మాటలు గ్రుడ్డివాని చేతిలో లాంతరు లాంటిది. కళ్ళులేని కబోదికి ఏదేని చేతికర్ర ఊతం కావాలి. ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలనుకునేవారికి మానవ రూపధారియైన భగవంతుని సహాయం తప్పనిసరి.**

**– మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

*వ్యవస్థాపకులు:*
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. బాబా బర్త్‌డే గిఫ్ట్ 6-13
3. అమరతిథి విశేషాలు 14-17
4. ఆంధ్ర రెస్ట్‌హౌస్ 18-19
6 లార్డ్‌మెహెర్ 20-27
7. సద్గురువు సందేశం 28-31
8. కల్చూరి డైనాస్టీ 32
9. మా మాటలు 33-35
10. బాటసారులు 36-37
11. జీవిత సభ్యులు 38
12. ప్రభుస్తుతి 39

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# హిందూపూర్‌లో ఏకాహం

## 2010 మే ఒకటి- రెండు తేదీలలో

అనంతపురం జిల్లా హిందూపురంలోని మారుతీ లాడ్జ్ (కె.ఎల్.రోడ్) ఆవరణలో 2010 మే ఒకటి- రెండు తేదీలలో ఉదయం 7 నుండి మర్నాడు 7 గంటల వరకు మెహెర్‌బాబా ఏకాహం నిర్వహించవలెనని తలపెట్టినట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ యం.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏకాహంలో పాల్గొనదలిచవారు వివిధ జిల్లాలకు చెందిన పలువురు బాబా ప్రేమికులు తమ వివరాలు 9441081623, - 9908854805, ఏప్రిల్ 20లోగా కె.ఎస్. విశ్వనాథ్, మారుతీలాడ్జ్, కె.ఎల్.రోడ్, హిందుపూర్, అనంతపూర్ జిల్లా పంపవల్సిందిగాకోరుతున్నారు.

# కోఠి సెంటర్‌లో రక్తదానం

ఫిబ్రవరి 28, ఆదివారం, (ఉ.8 నుండి మ॥ 12 వరకు)

ప్రతి ఏటా మాదిరిగానే బాబా వారి అమరతిథి, జన్మదినోత్సవ వేడుకలు పూర్తయిన పిదప, ఫిబ్రవరి 8, ఆదివారం ఉ.8 గంటలనుండి మ॥ 12 గంటలదాకా రక్తదాన శిబిరం కోఠి సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ పి.రాజేంద్రమెహెర్ (98490 46848) ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతగల యువత అందరూ ఈ రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. రక్తదానం వల్ల ఆపదలో వున్న మన తోటివారి ప్రాణాలను రక్షించిన వారమౌతామని, ఇది బాబా సేవగా భావించి, ప్రేమతో అధికశాతం యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనాలని శ్రీమతి నోరి స్వర్ణ సూర్యనారాయణ కోరారు.

# మల్లిక్ ఆడియో సిడీలు

మల్లిక్ బృందం సమర్పించు ఆడియో బాబావారి జన్మదినోత్సవం ఫిబ్రవరి 25న ఆవిష్కరించనున్నామని, సంగీతాభిమానులు తమ క్యాసెట్లు రిజర్వు చేయించుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్ - 9849821513 సంప్రదించగలరు.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# స్మారక స్థూపం



అవతార్ మెహెర్‌బాబా ప్రేమికులుగా తమ సర్వస్వం మెహెర్‌బాబా పాదాల చెంత వుంచి, జీవించి, గతించిన బాబా ప్రేమికుల సంస్మరణార్థం- 56 అడుగుల స్మారక స్థూప నిర్మాణపు పనులు మెహెరాబాద్‌లో ప్రారంభమయినాయి. స్వచ్ఛతకు సూచికగా తెల్లని పాలరాతితో ఈ నిర్మాణం చేపట్టారు. 1976 ప్రాంతంలో మెహెరాబాద్‌లో తన స్థిర నివాసం ఏర్పరుచుకున్న అమెరికన్ దేశీయుడు, ప్రముఖ ఆర్కిటెక్ట్ **టెడ్‌జడ్‌సన్** స్మారక స్థూప డిజైన్‌లను రూపొందించి బాబా ట్రస్టు సభ్యుల ఆమోదం రెండేళ్ళ క్రితమే పొందాడు. ప్రస్తుతం ప్రతిపాదిత పనులకు శ్రీకారం చుట్టారు. **తన పట్ల అచంచల విశ్వాసం, ప్రేమ వ్యక్తపరచి, ఎందరికో ఆదర్శంగా నిల్చిన బాబా ప్రేమికుల పేర్లుతో నిర్మించే ఈ ఎత్తైన స్మారక స్థూపం, నేటి తరం బాబా ప్రేమికులకు ఎంతగానో స్ఫూర్తిగా నిలుస్తుందని మెహెర్‌బాబా 1940 ప్రాంతంలోనే పేర్కొన్నారు.** మెహెర్‌బాబా కార్యదర్శిగా ఎనలేని సేవలందించిన **ఎఫ్.హెచ్. దాదాభాంజీ** 1944 ఆగస్టు 25న కాశ్మీర్‌లో మరణించాడు. అలాగే, మెహెర్‌బాబాను సాక్షాత్తూ యుగావతారునిగా ఆరాధించిన మెహెర్‌బాబా మేమమామ- **మాసాజీ,** 1944 డిశంబరు 19న తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగానే తనకోసం తమ సర్వస్వం అర్పించి, ప్రేమతో నిస్వార్థ సేవలందించిన తన ప్రేమికుల సంస్మరణార్థం ఒక స్మారక స్థూప నిర్మాణం ఆవశ్యకతపై మెహెర్‌బాబా ప్రస్తావించారు. అనంతరం, దిగువ మెహెరాబాద్‌లో, మాసాజీ సమాధి ప్రాంగణంలో, 1944 డిశంబరు 23న లాంఛనంగా స్మారక స్థూప నిర్మాణపు పనులకు బాబా శంఖుస్థాపన చేశారు. ఈ స్థూపం- చనిపోయిన తన ప్రేమికుల కోసం ఏమాత్రం కాదన్నారు. ఎందుకంటే వారికి పేరు ప్రఖ్యాతులు, కీర్తి ప్రతిష్టలపై ఎలాంటి వ్యామోహం లేదు. ఈ స్థూపం రాబోయే తరంలోని తనను ఆరాధించి, ప్రేమించే ప్రేమికులకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని బాబా తన సందేశంలో స్పష్టం చేశారు. అన్ని మతాలకు చెందిన తన ప్రేమికులకు గుర్తుగా, భిన్న మతాల సమైక్యతకు మౌన సాక్షిగా ఈ స్మారక స్థూపం నిలుస్తుందని బాబా అన్నారు. మెహెర్‌బాబా సందేశాలను ఆచరణలో అమలుపరచడం అసాధ్యమని అందరికీ తెలుసు. అలాంటి అవతారుని సందేశాలను అదేశాలుగా స్వీకరించి, ఆచరణలో నూరు శాతం అమలుచేసి బాబాలో ఐక్యమయిన పలువురి బాబా ప్రేమికుల పేర్లుతో నిలిచే ఈ స్మారక స్థూపం, బాబా ప్రేమికులందరికీ గొప్ప స్ఫూర్తిగా నిలవనుంది. త్వరలో నిర్మాణం పూర్తి కాగలదని ఆశిద్దాం.

❀

### బాబా జన్మదినోత్సవాల ప్రత్యేక వ్యాసం

# బాబా బర్త్‌డే గిఫ్ట్



యావత్తు ప్రపంచంలోని బాబా ప్రేమికులు **ఫిబ్రవరి 25న** మెహెర్‌బాబా జన్మదినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. తెల్లవారుఝూమున 5 గంటలకే బాబా ప్రేమికులు వారి వారి బాబా సెంటర్లలో ప్రార్థనలు, ఆరతి, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

మెహెర్‌బాబా తన 60వ జన్మదినోత్సవ సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో ఇలా అన్నారు.

**We are all one, that God alone is real and that all else is false**

**మనందరం ఒక్కటే. భగవంతుడు ఒక్కడే సత్యం మిగిలినదంతా అసత్యం అని అన్నారు.**

మెహెర్‌బాబా పూనే మహా నగరంలో 1894 ఫిబ్రవరి 25న షిరీన్‌మాయి,షిరియార్జీ జొరాష్ట్రియన్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు.

1969 జనవరి 31న బాబా తన భౌతికదేహం త్యాగం చేశారు. అనంతరం, ఆయన్ని ఏడు రోజులపాటు, అంటే, ఫిబ్రవరి 7 దాకా , అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రం నుండి ఐదు కిలో మీటర్ల దూరంలో గల మెహెరాబాద్‌లో గల సమాధిలో మెహెర్‌బాబాను బాబా ప్రేమికుల దర్శనార్థం వుంచారు.

ఏడవ రోజున, అంటే, ఫిబ్రవరి 7న సమాధి చేశారు.

జొరాష్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 7వ తేదీ, అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవం అయ్యింది.

పుట్టినరోజునాడే అవతారుని అమరతిథి కూడా అయింది.





1950వ దశకంలోనే మెహెర్‌బాబా ఒక సందేశంలో ఇలా అన్నారు....

I am never born, I never die.

Yet, every moment, I take birth and undergo death. The countless illusory births and deaths are necessary landmarks in the progression of man's consciousness to Truth — a prelude to the Real Death and Real Birth. Real Death is when one dies to self, and Real Birth is, when dying to self, one is born in God, to live forever His eternal life consciously.

I say with divine authority today that I am the Ancient One and the slave of those who really love me.

మెహెర్‌బాబా తానేమీ మహత్యాలు చేయనని అనేక సందర్భాల్లో అన్నారు. తనను నిరంతరం హృదయపూర్వకంగా స్మరించమన్నారు.

నీవు ఎల్లప్పుడూ ద్వేషించే వాళ్ళతో కూడా ప్రేమగా ఆప్యాయతతో వుండటం అలవరచుకోమన్నారు.అలా చేయడమే తనను ఆరాధించడమని స్పష్టం చేశారు.

**ఐతే, మనబోటి సామాన్యులకు ఈ పథంలో పయనించడానికి చాలా కాలం పట్టవచ్చు.**

అన్ని కష్టాలకు ఒక చిట్టచివరి గమ్యం అనేది వుంటుంది.

ఆధ్యాత్మిక చింతనకు మాత్రం అంతం అనేది లేదు.

ఆధ్యాత్మిక ఆనందం అనంతమైనది, శాశ్వతమైందని అని అంటూ మీ మంచితనం, చెడు లక్షణాలు అన్నీ నాకు సమర్పించి, నాలో మీరు అనంత ఆనందాన్ని అనుభవించమని బాబా ఒక సందేశంలో పేర్కొన్నారు.

**మెహెర్‌బాబా తానేమీ మహత్యాలు చేయనని చాలా స్పష్టంగా పలుమార్లు ప్రకటించారు.**

ఐతే బాబావారిచ్చిన ఈ సందేశాన్ని ఒకసారి పరిశీలించండి.

"I may give you nothing"
I may give you more, much more than you expect,
or may be nothing, and that nothing may prove to be
everything. So I say, come with open hearts to
receive much or nothing from the Divine Beloved.

Come to receive not so much of My words but of My Silence.
God does everything and in another sense does nothing.
Although God does nothing, those who
approach Him with love and surrender derive
everything that matters in the spiritual realm.

**ఈ సందేశానికి స్వేచ్ఛానువాదం ఇలా వుంది....**

నేను బహుమతిగా నీకేమి ఇవ్వకపోవచ్చు.

నీవు ఆశించిన దానికంటే కూడా ఎక్కువ బహుమతిగా నేను ఇవ్వవచ్చు. లేదా ఏమీ ఇవ్వకనూ పోవచ్చు.

అయితే, నేను ఏ బహుమతీ ఇవ్వకపోవడమే ఎన్నో బహుమతులు ఇచ్చినట్లు కూడా.

కాబట్టి, నేను బహుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఏమిచ్చినా అందుకునేందుకు వీలుగా మీలో ఎలాంటి ఆలోచనలు, కోరికలు లేకుండా నా దగ్గరకు రండి – అని బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు.

అలాగే, నేనేదో సందేశమిస్తానని, నా మాటలు వినడం కోసం కాకుండా, నా మౌనాన్ని అర్ధం చేసుకోవడానికి నా దగ్గరకు రండి అని బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు.

భగవంతుడు మిమ్ముల్ని అన్ని విధాల ఆదుకుంటాడు.

లేదా ఏమీ ఆదుకోలేకపోవచ్చు. భగవంతుడు ఏమీ చేసినా, చేయకపోయినా, ప్రేమతో, అంకితభావంతో, విధేయతతో, ఆయన దరి చేరితే, ఆధ్యాత్మికంగా అనంతమైన సహాయం ఆయన ద్వారా మీకు లభిస్తుందని బాబా తన ప్రేమికులకు స్పష్టం చేశారు.

మెహెర్‌బాబా అంటే తెలుగులో సమానార్ధంగా **దయగల తండ్రి** అని చెప్పుకోవచ్చు.

ఆయన ప్రేమావతారుడు.

ప్రేమతో దేనినైనా సాధించవచ్చుని బాబా సందేశం.

మెహెర్‌బాబా ఏ మతానికి చెందినవాడు కాదు.

అన్ని మతాలు ఒక్కటే అంటూ–

**'ప్రేమ'** తన మతం అని బాబా పలుమార్లు ప్రకటించారు.





## యదార్ధ సంఘటన

# జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా

భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం – సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యం.హిదయతుల్లాకు సంబందించిన ఒక యదార్ధ సంఘటన ఇలా వుంది.

ఈ విషయాలను జస్టిస్ యం.హిదయతుల్లా గారే స్వయంగా రాసుకున్న జీవిత చరిత్రలో **MY OWN BOSWELL** – అనే గ్రంధంలో మెహెర్‌బాబాతో గల తన పరిచయం గురించి క్లుప్తంగా ఇలా వివరించారు.

**BOSWELL – అం**టే తెలుగులో సమానార్ధంగా జీవిత చరిత్ర అని చెప్పుకోవచ్చు.

జస్టిస్ హిదయతుల్లా బాబా కార్యక్రమాల్లో పలుమార్లు పాల్గొని అవతార్ మెహెర్‌బాబా గురించి విశేషంగా ప్రసంగించారు.

ఒక దఫా న్యూ ఢిల్లీ బాబా సెంటర్ వారు ఏర్పాటు చేసిన మెహెర్‌బాబా 68వ జన్మదిన వేడుకలలో పాల్గొని జస్టిస్ హిదయతుల్లా ప్రసంగించారు.

మెహెర్‌బాబా ప్రవచించిన **'ప్రేమ'తత్వం** యావత్తు ప్రపంచ శాంతి సుస్థిరతకు అత్యవసరం అని ఈ ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు.

వీరి పూర్తి ప్రసంగ పాఠవాన్ని ఈ సంచికలో వ్యాస విస్తీర్ణ భీతివల్ల ప్రచురించలేక పోతున్నాం. మరో సందర్భంలో తప్పక ప్రచురించగలం.

కాగా, ఆనాడు ప్రధాన న్యాయమూర్తి హోదాలో జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా చేసిన పూర్తి ప్రసంగాన్ని ఢిల్లీ బాబా సెంటర్ వారు తమ **గోల్డెన్ జూబ్లీ సావనీర్‌లో** ప్రింట్ చేశారు. ఆ ప్రతుల జిరాక్స్ నకళ్ళను విశాఖపట్నంలో వుంటున్న బాబా ప్రేమికులు శ్రీ **హరి మెహెర్** మాకు పంపారు. అలాగే, జస్టిస్ హిదయతుల్లా గ్రంధస్తం చేసిన **MY OWN BOSWELL** లోని బయోగ్రఫీలోనించి కొన్ని పేజీలు కూడా శ్రీ హరిమెహెర్ మాకు పంపారు.

వీరికి ఈ కాపీలు– పుస్తకాలను విశాఖలోనే వుంటున్న ప్రముఖ న్యాయవాది కీ౹౹శే౹౹ వీరన్న గారబ్బాయి ఇచ్చారని చెప్పారు.

తెలుగు పాఠకులందరి తరఫున వీరిద్దరికీ జైబాబా....

**Original text published in My Own Boswell (page No. 217)**

## 27. CHIEF JUSTICE OF INDIA (25 FEBRUARY, 1968)

**By perseverance the snail reached the Ark.**
**CH. Spurgeon-Salt Sellars**

As the time approached for the next vacancy speculation became strong whether I would be accepted as Chief Justice or whether some other judge would be chosen. The speculation arose from the fact that I was almost the youngest judge in the court, bar one. I was not told that my name was sent up. Under the Constitution the Chief Justice of India is not consulted about the appointment of his successor. On the other hand the President makes the appointment after consultation with such judges of the Supreme Court and the High Courts in the States as he may deem necessary. The practice, as I learnt later, varied with Chief Justices. Some of them only reported that a vacany was due, some added the name and age of the senior puisne and some the name of the next judge also. Wanchoo, who was the retiring Chief Justice, must have followed one of these courses. My term was to commence on the 25 February 1968.

A few months before, I had presided over a meeting in honour of Mehr Baba, a saint who had assumed silence for many years': After the meeting he was sent tlie tape recorded reports' which also contained my speech. Meher Baba sent me a message through a devotee (an M.P. who is unfortunately no more with us). It was a cryptic sentence, "Remember me on my next birthday ." At that time none of us understood what it meant. Later I knew. His birthday was on the 25th February! This was the second time when a holy man had looked into my future. The first time it was Tajuddin Baba of Nagpur.

My appointment was well-received .. All newspapers wrote long sketches of my life and the *Hindu* in particular was extremely generous. However, among the letters was a post-card written in red-ink which said that I would be murdered before the end of the next month. It was unsigned and I tore it up attaching no importance to it





MY OWN BOSWELL గ్రంథంలో పేజి నంబరు 217 లో జస్టిస్ హిదయతుల్లా మెహెర్‌బాబాతో తన పరిచయం గురించి ఇలా ప్రస్తావించారు.

ఈ ఒరిజినల్ ప్రతిలోని అంశాలను యథాతథంగా పేజి నెం 10లో పాఠకుల పరిశీలనార్ధం ప్రచురించడమైంది. దయచేసి పరిశీలించండి.

" **మె**హెర్‌బాబా మౌనావతారుడు.

**1967 కంటే ముందు, కొన్ని నెలల ముందుగా,** స్థానిక మెహెర్‌బాబా సెంటర్‌వారు మెహెర్‌బాబా జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగించే అవకాశం నాకు లభించింది.

నాతోపాటు పలువురు బాబా ప్రేమికులు కూడా మెహెర్‌బాబా జన్మదినోత్సవ వేడుకలపై ప్రసంగించారు.

ఆనాటి సభలో ప్రసంగించిన వక్తల ఉపన్యాసాలు, ఇతర కార్యక్రమాల వివరాలు అన్నింటినీ టేపుచేసి మెహెర్‌బాబాకు తెలియజేసేందుకై స్థానిక బాబా ప్రేమికులు మోహెరాజాద్‌కు పంపారు.

ఆ టేపుల్లో బాబా గురించి నేను చేసిన ఉపన్యాసం విషయాలు కూడా వున్నాయి.

ఆ దరిమలా, నా ప్రసంగం విన్నటువంటి మెహెర్‌బాబా, ఢిల్లీలోనే వుంటున్న తన ప్రేమికుడు, పార్లమెంటు సభ్యుడైన సర్దార్ అమర్‌సింగ్ సైగల్ ద్వారా బాబా ఒక సందేశం నా కోసం ప్రత్యేకంగా పంపారు.

ఆ సందేశం ఎలా వుందంటే, చాలా క్లుప్తంగా వుంది.

**It was a cryptic sentence.**

అదేమంటే–**"Remember me on my next birthday"** అని బాబా తన సందేశంలో చాలా క్లుప్తంగా పేర్కొన్నారు.

**"తదుపరి సంవత్సరం అంటే, 1968 ఫిబ్రవరిలో వచ్చే బాబావారి పుట్టినరోజును నన్ను గుర్తుంచుకోమన్నారు.**

బాబావారిచ్చిన ఈ సందేశాన్ని సర్ధార్‌జీ నాకు అందించారు.

ఐతే, అప్పట్లో మాకెవరికీ ఆ సందేశం యొక్క విశేషత గురించి ఏమీ అంతుపట్ట లేదు. అర్ధం కూడా కాలేదు.

**ఇదిలావుంటే, 1968 ఫిబ్రవరి 25న నేను భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీం కోర్టు- ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేసిన రోజయింది.**

**1968 ఫిబ్రవరి 25న అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవం కదా.... అదీ సంగతి.... అసలు విషయానికి వస్తే,**

నాకు న్యాయమూర్తుల సీనియారిటీలో ప్రధాన న్యాయమూర్తినికాగల అవకాశాలు మృగ్యం. ఆ గ్రంథంలో హిదయతుల్లా ఏమని రాసారంటే.....

......I was almost the youngest judge in the court, bar one. I was not told that my name was sent up. Wanchoo who was the retiring chief Justice అని ఆయన పేర్కొన్నారు. ...... .......

This was the secord time when a holy man looked into my feature. The first time it was Tajuddin Baba of Nagpur. **My Own Boswell page No. 217.**

**తాజుద్దీన్ బాబా, నాగపూర్, గురించి తన అనుభవాలను ప్రస్తావిస్తూ జస్టిస్ హిదయతుల్లా.... ఇదే గ్రంథంలోని ముందు పేజీల్లో ఇలా అన్నారు.**

**నా** చిన్నతనంలో మా ఇంటి ప్రాంగణంలోనే నా స్నేహితునితో కలిసి ఆటలు ఆడుకుంటున్నాను. ఏదో పెద్ద జండాలతో, పాటలు- నృత్యాలతో ఊరేగింపు మా ఇంటివైపు రావడం చూసి, నేను మా ఇంట్లోకి పారిపోయి, మా అమ్మ చాటున దాక్కున్నాను. ఆ ఊరేగింపుల్లోంచి ఒక ముఖ్యమైన వ్యక్తి మా ఇంటికి వచ్చి ఆరుబయట కూర్చున్న మా నాన్నగారితో ఏదో మాట్లాడాడు.

ఆ వచ్చిన పెద్దమనిషి నా గురించి వాకబు చేశాడు.

## 1965 BIRTHDAY MESSAGE

### Meher Baba

Be true to the Trust I repose in you and remember Me wholehear tedly.
All talk about the Path and the Goal is a lantern carried by a blind man. A blind man needs a staff in his hand; the seeker needs his hand in God-Man's.
No sooner you begin to love those whom you cannot love, you begin to love Me as I should be loved.
To love those whom you could not hate is natural, but to love those whom you cannot love is to love Me as I should be loved.





# జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా

(1905 డిశంబరు 17-1992 సెప్టెంబరు 18)



చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియగా వ్యవహరించిన తొలి మహమ్మదీయుడు- జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా.

ఈయన ఉపరాష్ట్రపతిగా (1979- 1984) పూర్తికాలం పని చేసారు.

1969లో చీఫ్ జస్టిస్ హోదాలో కొనసాగుతూ భారత తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసారు.

చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా 1968 ఫిబ్రవరి 25 నుండి 1970 డిశంబరు 16 దాకా వున్నారు.

చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియగా, భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి వంటి మూడు అత్యున్నత- పదవులలో పనిచేసిన ఏకైక వ్యక్తి మహమ్మద్ హిదయతుల్లా.

---

దాంతో నా కోసం మా నాన్న గారు ఇంట్లోకి వినిపించేలా నన్ను బయటకు రమ్మనమన్నట్లు పిలిచారు.

నేను బయటకు రావడానికి ఇష్టపడకుంటే నా అన్నయ్యలు ఇద్దరూ చెరొకరు నా చేతులు పట్టుకుని బయటకు బలవంతంగా తీసుకొచ్చారు.

నన్ను చూడగానే, ఆ వచ్చిన పెద్దాయన తన జేబులు తడుముకుంటూ, తనతో తీసుకొచ్చిన సగం కాల్చి ఆర్పి వేసిన **"బీడి"** ముక్కను ఒక కాగితంలో చుట్టివున్నదాన్ని నాకిచ్చారు. **ఈ బీడి ముక్కను నాగపూర్‌లో వుంటున్న తాజుద్దీన్ బాబా- నాకోసం ప్రత్యేకంగా పంపారని చెప్పారు.**

**"This will be thy pen and with this pen those shalt ride an elephant"** అని సద్గురు తాజుద్దీన్ దీవించి పంపారని చెప్పి, వారు వెళ్ళిపోయారు.

ఆ బీడిముక్కను మా అమ్మ భద్రంగా దాచిపెట్టింది.ఆ దరిమలా నా దగ్గర- నేటికీ పదిలంగా వుంచుకున్నానని జస్టిస్ హిదయతుల్లా పేర్కొన్నారు.

మెహెర్‌బాబా నామాన్ని హృదయపూర్తిగా ఒక్కసారి తలచినా చాలు, ఈ భవ సాగరాన్ని అవలీలగా ఆయన దాటవేయిస్తారని బాబా ప్రేమికుల అనుభవ సారం.

# అమరతిథి విశేషాలు

మెహెరాబాద్‌లో అవతారుని అమరతిథి వేడుకలు జనవరి 30,31, ఫిబ్రవరి 1వ తేదీలలో ఘనంగా జరిగాయి. సుమారు 90 లక్షల మంది మెహెరుడిని దర్శించుకున్నారని స్థానిక దినపత్రికల బోగట్టా.

కాగా, మొత్తం 25 వేల మంది పలు ప్రాంతాలనుండి మెహెరాబాద్‌కు అమరతిథిలో పాల్గొనేందుకై విచ్చేసారని, బాబా ప్రేమికుల రాకపోకల రిజిస్ట్రేషన్ వివరాలు పర్యవేక్షించిన శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తంలో 14,112 మంది పురుషులు, 10,888 మంది స్త్రీలు రిజిష్టరు చేయించుకున్నట్లు ఆయన తెలిపారు.

క్యూలో నిల్చుని బాబా సమాధి దర్శనార్థం కోసం ప్రతి 500 మందికి ఒక టోకెన్ నంబరు చొప్పున, 36 నంబర్లుదాకా జారీచేశారు. మెహెర్‌బాబా భౌతిక దేహం త్యాగం చేసినరోజు 1969 జనవరి 31 కాబట్టి, జనవరి 30 అర్ధరాత్రి 12 గంటల నుంచి జనవరి 31 అర్ధరాత్రి దాకా, ఈ టోకెన్ నంబర్లు కొనసాగాయి.

కాగా, అనేక వేలమంది క్యూలో నిల్చోకుండానే, బాబా సమాధిని సమీపంలోనే వుండి అవతారునికి ప్రణమిల్లినట్లు సమాచారం.

అమరతిథి మూడ్రోజుల వేడుకలలో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు














ప్రదర్శించారు. ముఖ్యంగా చెప్పుకోవాలంటే శ్రీకాకుళం బాబా సెంటర్ తరపున శ్రీ సి.వై.చింతామణి రాసిన గీతాలను అనుసరించి, జనవరి 30న **మెహెరాబాదే పుణ్యక్షేత్రం - నృత్యరూపకాన్ని** ఏడు సంవత్సరాల బాల బాలికల నుండి ఏడు పదుల వయస్సు వారిదాకా అంతా కల్పి సుమారు 70 మంది అవతారుని సందేశాలపై చక్కని నృత్యరూపకాన్ని 45 ని॥ పైగా ప్రదర్శించి ఆహుతుల్ని అలరించారు.

అలాగే, జనవరి 31న హైదరాబాద్, కోఠి సెంటర్ తరపున **'మెహెర్‌లీలలు'** నృత్యరూపకాన్ని కుమారి అశ్చర్య, మెహెర్‌నిధి, మెహెర్ ప్రణతి, చక్కగా ప్రదర్శించారు. స్వర్గీయ డా॥ శంకర శ్రీరామారావు ,ఏలూరు, రాసిన గేయరూపకం ఆధారంగా అవతారుని జననం, ఆయన సందేశాలను వివరించే కథా వస్తువుతో సాగిన ఈ 30 ని॥ నృత్యరూపకం ఆద్యంతం చక్కగా కొనసాగింది. ఆరేదేళ్ళ వయస్సు కూడా వుండని చిన్నారి **మెహెర్ నిధి** తన చక్కని హావభావాలతో, బహుపదునైన గంభీర అభినయ ముద్రలతో అవతారుని సందేశాలు అద్వితీయంగా ప్రదర్శించింది. శ్రీ మూర్తి దంపతులు షెరియార్జి, షిరీన్‌మాయిగాను, శ్రీ నోరి సూర్యనారాయణ, సాక్షాత్తూ మెహెర్‌బాబా పాత్ర ధరించారు. ఈ రూపకం సందేశాత్మకంగా వుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఇటీవల రూపొందించిన మెహెరుని చలన చిత్రాన్ని జనవరి 31న ప్రదర్శించారు. ఇవికాక పలువురి బాబా ప్రేమికుల భజనలు, కవ్వాలీలు, ఘజల్స్‌తో మెహెరాబాద్ "ఆ మూడు రోజులూ అలసట ఎరుగక అనిర్వచనీయంగా గడిచాయి. జనవరి 30 నుండి పౌర్ణమి రాత్రిళ్ళు కావడంతో, రాత్రి పూట - పిండి ఆరబోసినట్లు రాత్రిళ్ళు చక్కని వెన్నెలతో మెహెరాబాద్ పరిసరాలు ప్రశాంతంగా అగుపించాయి.

జనవరి 31న, ఆ మర్నాడు, ఫిబ్రవరి 1 ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా ట్రస్టు చైర్మన్, భావూజీ మెహెరాబాద్ సమాధి ప్రాంగణంలోగల వేదికపైనే ఆశీనులయ్యారు.

జనవరి 31న బాబా ప్రేమికులందరినీ ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా భావూజీ తన ప్రసంగంలో – అవతారుడు శరీరం వదిలిపెట్టినా, సజీవంగానే వుంటారు. తమ విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే వుంటారు. ఒక రోజా, రెండు రోజులా, వందేళ్ళ వరకూ అవతారుడు చురుకుగా పనిచేస్తూనే వుంటారు. ఈ కాలంలో మీరు పిలిచినా, పిలవక పోయినా మీకు సహాయం చెస్తాడు. అయితే వంద ఏళ్ళు అయ్యాక ఆయన విశ్రాంతికి వెళ్ళి పోతాడు. అప్పుడు కేవలం పిలిచితే పలికే దైవం – అవతారుడు, అని అన్నారు.

బాబా సశరీరం వదిలి 41 సంవత్సరాలయింది. విశ్వ వ్యక్తీకరణ 59 సంవత్సరాలు పడుతుంది. ఈ వచ్చే 59 సంవత్సరాలు బాబా ఎప్పటిలానే మన మధ్య భౌతికంగా వున్నట్లుగానే వుంటారు. ఆ దరిమిలా మనస్ఫూర్తిగా పిలిస్తే పలుకుతారు. అవతారుడు సర్వ శక్తిమంతుడు. ఆయనకి రేపు లేదు. నిన్న అసలే లేదు. భగవంతునికి వున్నది కేవలం నేడు మాత్రమే. పరాత్పరుడికి అన్ని రోజులు నేటి క్రిందనే లెఖ్క. మరచిపోకండి. అమరతిథి కూడా అంతే. నిన్న, రేపు లేదు. అమరతిథికి కేవలం ఈ వేళ









మాత్రమే. నిన్న, రేపు మరచి పోవాలి. అప్పుడే మనకి 'నేడు' ఈనాడుగా మారుతుందిD

అని భావూజీ తన సందేశంలో పేర్కొన్నారు.

అనంతరం, అనంతపురం జిల్లా ధర్మవరం బాబా సెంటర్ తరఫున శ్రీ శ్రీనిబాబా (చెన్నై) **'మ్యూజిక్ ప్యూజన్'లో** చెన్నైనగరంలో వుంటున్న ప్రముఖ వాయిద్య కళాకారులతో ముఖ్యంగా వయొలిన్, వీణ, మృదంగాలపై మెహెరుని నామామృతాన్ని వీనులవిందుగా వినిపించారు.

జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 దాకా మౌనం ప్రకటించే ముందుగా అహ్మద్‌నగర్ బాబా సెంటర్‌వారు ప్రతి ఏడాది మాదిరిగా క్రొత్తగా రూపొందించిన ఒక గీతం– **ఓఓ– చలో చలో – మెహెర్ దర్బార్** పాటను మధురంగా ఆలాపించారు. అనంతరం **బిగిన్ ది బిగిన్ ఆడియో** క్యాసెట్ ప్లే చేసి, **మెహెర్‌ధున్,** కొద్ది క్షణాలు ఆలాపించాక, బాబా ప్రేమికులందరూ 15 ని॥ పాటు అవతారుడిని స్మరిస్తూ మౌనంలో వున్నారు.

జనవరి 31న దిగువ మెహెరాబాద్‌లో ఉదయం 7 గంటలకు ధుని వెలిగించారు. దిగువ మెహెరాబాద్‌లో దేశంలోని పలు ప్రాంతాలనుండి వచ్చిన బాబా ప్రేమికుల ఎగ్జిబిషన్ స్టాల్సు ఆకర్షణీయంగా వున్నాయి. రకరకాల క్రొత్త రకం బాబా లాకెట్లు, బాబావారి చిత్రపటాలు, ప్రసాదాల అమ్మకం ముమ్మరంగా సాగింది.

# ఆంధ్రా రెస్ట్‌హౌస్




తెలుగువారికే కాకుండా, ఎందరో బాబా ప్రేమికులకు, ముఖ్యంగా 41వ అమరతిథి వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసిన వృద్ధులకు, వయస్సుమీరిన వారికి ఆంధ్రా రెస్ట్‌హౌస్ తక్కువ బడ్జెట్‌లో, ఆధునిక సౌకర్యాలతో చక్కని ఆసరా' కల్పించింది. రెస్ట్‌హౌస్ నిర్వాహకులు అభినందనీయులు.

41వ అమరతిథి నాటికి అక్కరకు వచ్చేలాగా, సుమారు నాలుగు నెలల్లో రెస్ట్‌హౌసు పై భాగాన మొదటి అంతస్తు నిర్మాణం పూర్తిచేసారు. స్త్రీ,పురుషులకు విడివిడిగా విశాలమైన గదులు నిర్మించారు. క్రింది అంతస్తులో వృద్ధుల కోసం మంచాలు ఏర్పాటు చేశారు. పై అంతస్తులో వినైల్ టైల్సు, దానిపై ఎర్రని జంపకానాలు ప్రేమికులకు అనువుగా పరిచారు. తగినన్ని పరిశుభ్రమైన వాష్ రూంలు ఏర్పాటు చేశారు. ఎంతో పరిశుభ్రంగా వున్న ఈ వాతావరణంలో మరెంతో శుచిగా వంటకాలు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లు వృద్ధులైన వారికి ఎంతో అవసరం. ఆ అవసరాలను నిర్వాకులు గుర్తించారని చెప్పాలి. మొదటి అంతస్తులో తూర్పు భాగాన ఏర్పాటు చేసిన అవతారుని చిత్ర పటాలు, విద్యుత్ అలంకరణ, ప్రధాన రహదారిలో క్రొత్తగా నిర్మించిన స్వాగత ద్వారాన్ని బాబా ప్రేమికులు తప్పక పరిశీలించాలి. విశ్రాంతి భవనంలో సుమారు 150 మందికి భోజన, వసతి సౌకర్యం కల్పించారు. అమరతిథి మూడ్రోజులలో సుమారు 1500 మందికి పైగా బాబా ప్రేమికులు భోజన ఫలహారాల సౌకర్యం పొందారని, కార్యనిర్వాహకులు శ్రీ వి. ఆర్.కె. శాస్త్రి తెలిపారు.





ఇందుకోసం ఓ ప్రత్యేక భోజనశాల నిర్మాణం గెస్టుహౌసుకు దక్షిణాన అదనంగా చేపట్టారు. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీలలో అర్ధరాత్రి నుండీ పెద్ద పెద్ద డెహిషాలలో వేడినీళ్ళు కాచి ప్రేమికులకు అందించారు. 41వ అమరతిథి వేడుకల్లో పాల్గొనేందుకై ఆంధ్రా రెస్టుహౌసులో ఆసరా తీసుకున్న బాబా ప్రేమికులందరూ, రెస్ట్‌హౌస్ నిర్వహణ కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావు సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన **టాస్క్ మాస్టర్** అని కొనియాడారు.

కాగా, ఆంధ్రా రెస్టుహౌసులో మరిన్ని సౌకర్యాల కల్పనకు వీలుగా, విచ్చేసే బాబా ప్రేమికులందరికీ మరింత సహకారం అందించేలా, బాబా ప్రేమికులు తమ శక్త్యానుసారం తగిన విరాళాలు అందించాలని శ్రీ వై. యస్. రావ్, విజ్ఞప్తి చేశారు. ❀

# మంత్రవాది వారి ఆడియో సిడీలు



బాబా ప్రేమికులు, శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి పాఠకులందరికీ సుపరిచితులు.

శ్రీరామమూర్తి గొప్ప చిత్రకారుడు, చలన చిత్ర నటుడు, న్యాయవాది, రచయిత, గాయకుడు, క్రీడాకారుడు– అన్నింటికీమించి బాబా సేవలో సేదతీరుతున్న గొప్ప బాబా ప్రేమికుడు.

ఆయన స్వీయ రచనలో ఎన్నో బాబా పాటలకు బాణి కట్టారు. ఆయన రాసిన పాటలు భావ, రాగ, తాళ, యుక్తంగా, భక్తి – ప్రేమలతో నిండి వుంటాయని ఆయన్నెరిగిన వారందరూ చెప్తారు. ఈ నేపథ్యంలో గత రెండు మూడేళ్ళుగా ఎంతగానో శ్రమించి, అత్యున్నత సాంకేతిక వాయిద్య సహకారంతో– **శ్రీ మంత్రవాది తన స్వీయ రచనలతో కూడిన బాబా పాటలతో ఒక ఆడియో ఆల్బంను ఇటీవల రూపొందించారు. ఈ సిడి త్వరలో విడుదలకానుంది.**

**వీనులవిందుగా వున్న ఈ ఆల్బం ఖరీదు ఇంత అని ఖచ్చితంగా రేటు నిర్ణయించలేదన్నారు. ఐతే, ఈ సి.డి. అమ్మకం ద్వారా వచ్చే నగదును** గుంటూరు బాబా సెంటర్ అభివృద్ధికి అందజేయనున్నామని శ్రీ మంత్రవాది పేర్కొన్నారు. గుంటూరు బాబా సెంటర్ అభివృద్ధి కోసమే ఈ సిడిల రూపకల్పన చేశామని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి, హైదరాబాద్ ఫోన్– 040–23816155 సంప్రదించగలరు. **ప్రాప్తిస్థానం:** శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ నోరి సూర్యనారాయణ, కోఠి సెంటర్, శ్రీ బాలాజి, హైదరాబాద్‌ల వద్ద ఈ సిడిలు లభిస్తాయని ఆయన అన్నారు. ❀



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

**కా**స్తంత తీవ్ర స్వరంతో, మరి కాస్తంత వెటకారంగా.

ప్రేమాశ్రమ వంటగది ఇన్‌చార్జి ఛగన్.

బాబాకి కోపం వచ్చింది. 'ఛగన్ ఎక్కడున్నాడు, వెంటనే పిలవండి అన్నారు.

పాపం - ఛగన్ పరుగెత్తుకు వచ్చాడు.

అతన్ని చూస్తూనే బాబా అగ్గిగుగ్గిలం అయ్యాడు. "ఇదేనా వాడి పద్ధతి.

వుడికీ వుడకని అన్నం పెడతావా? నా పిల్లలని చంపేయాలనుకొంటున్నావా?

ఏమిటి సిగ్గులేదు నీకు!

నల్ల తుమ్మ మొద్దు మొహం నువ్వూను!

నీ మొహం చూపించకు.

తాడి చెట్టులా ఎదిగావు!

కానీ బుద్ధి లేదు నీకు.

బాబా ఎడా పెడా వాయించేసారు.

వీడికి బుద్ధిరావాలంటే వొకటే మందు అన్నారు.

రుస్తుంని పిలిచి ఛగని బెత్తంతో నాలుగుసార్లు కొట్టమన్నారు.

ఎదురు ప్రశ్న వేయటం అలవాటు లేని మండలి వ్యక్తి రుస్తుం.

అందుకనే బాబా చెప్పినట్లే చేశాడు.

నాలుగు బెత్తం దెబ్బలు పడ్డాక కూడా ఛగన్ నోరు విప్పితే వొట్టు. తల పై కెత్త లేదు.

బాబా కోపం చల్లారలేదు.

"ఏం! ఇంకా అలా స్థంభంలా నిలబడ్డావే!

ఫో! ఇక్కడినుంచి ఫో! నీకే చెప్పేది. నీ మొహం నాకు చూపించకు అన్నారు.

పాపం! పిచ్చి ఛగన్.



మెహెర్‌బాబా ఫిబ్రవరి 2010

బాబా మాటలు అశనిపాతంలా తగిలాయి.

ఖిన్నుడయ్యాడు. 'నువ్వు ఫో', అని బాబా అనగానే వెనక్కి తిరిగాడు.

ఎక్కడికి వెళ్ళాడో తెలియదు కానీ, బాబా సమక్షం నుంచి తప్పుకొన్నాడు.

పాఠకమహాశయా!

ఛగన్ పర్వం ఇంతటితో పూర్తయిందనుకొంటున్నారా!

అలా అనుకొంటే మీరు తప్పులో కాలు వేసినట్లే! బాబావారి గురించి మీకేమీ తెలియనట్లే లెక్క!

ఛగన్ వెళ్ళిన కాసేపటికి ఏమయిందో తెలుసా మీకు.

'వెంటనే వాడిని తీసుకురా', అని ఛాన్జీకి చెప్పారు.

ఛాన్జీ వెంట మరో ఇద్దరు బయలుదేరారు.

ఛగన్ ఎక్కడున్నాడు. ఎక్కడికి వెళ్ళాడు.!

ఈ ముగ్గురికీ తెలియదు బాబా ఆజ్ఞ కాదనలేరుకదా.



ఛగన్ కోసం గాలింపు మొదలు పెట్టారు. తెలిసిన చోట్లన్నింటికీ వెళ్ళారు.

ఛగన్ జాడ కనబడలేదు.

ఈ మాట వింటానే బాబా అగ్గి గుగ్గిలమయ్యారు.

ఎదురుగా కూర్చొన్న రావ్ సాహెబ్, మెహెర్జీలపై విరుచుకు పడ్డారు.

“ఇక్కడేం చేస్తున్నారు - మీరు. వెళ్ళి ఛగన్‌ని పట్టి తీసుకురండి” అన్నారు.

రావ్‌సాహెబ్, మెహెర్జీలు చాలా చోట్ల వెతికారు. ఎక్కడా ఛగన్ జాడ కనబడలేదు. స్టోరు రూమ్‌లో ఏమన్నా దాక్కున్నాడేమో అనుకొంటూ ఆ సామన్ల గదికి వెళ్లారు.

అక్కడ వో మూల ఛగన్ వున్నాడు.

అక్కడి దృశ్యం చూసి అవాక్కయ్యారు.

“ఔరా! ఇంత తొందర పాటా? నీకేమయింది, అంటూ ఛగన్‌ని పట్టుకొన్నారు. చేతిలో రేజర్‌తో మెడ కోసుకోడానికి రెడీగా వున్నాడు

వీళ్ళు వెళ్ళటం ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఛగన్ దక్కేవాడు కాదు.

‘ఔరా! ఇంత తొందరపాటా? అని మందలించారు.

బాబా సమక్షానికి తీసుకువెళ్ళారు.

చూసింది చూసినట్లు బాబాకి మెహెర్జీ చెప్పాడు.

సావధానంగా బాబా విన్నారు.

ఛగన్‌కి చివాట్లు పెట్టారు. నీకు సిగ్గుందా? అంటూ నిలదీశారు. నువ్వు చేసిన అఘాయిత్యానికి సిగ్గుపడాలి నువ్వు అన్నారు.

“నా శరణు వచ్చా నన్నావు. నా పాదాక్రాంతుడి వయ్యాక, నీ ప్రాణాలు నీ చేతిలో లేవు. అవి నా దగ్గరన్నాయి. అవి నా సొత్తు. నీ సొత్తుని నాశనం చేస్తావా! అంత ధైర్యమా నీకు? అయినా ఆత్మహత్య చేసుకొంటావా! సిగ్గులేదూ! పిరికి వాళ్ళే అలా చేస్తారు. నిజమైన మరణం, నిజమైన జీవనం అంటే ఏమిటో తెలుసా! నా శిక్షని ఆనందంగా భరించాలి. కిమ్మన కూడదు. ఆ బాధ తట్టుకోలేక, మరణించాల్సి వచ్చినా సరే ధైర్యం కోల్పో కూడదు.

ఈ సంగతిని గుర్తుంచుకో. మరచిపోకు, అని ఛగన్‌కి చెప్పారు.

‘నిన్ను క్షమించాను ఫో’ అన్నారు.

ఎక్కడికి పోతావు. దగ్గరికిరా అంటూ ఆలింగనం ఇచ్చారు. బాబా స్పర్శతో ఛగన్‌లో గూడు కట్టుకొన్న, నిరాశ, నిస్పృహ మాయమయినై.







మనస్సు తేలికపడింది. వెంటనే డ్యూటీకి వెళ్ళాడు. చిరునవ్వులు చిందిస్తూ.

మర్నాడు (జనవరి 18వ తేదీ). బాబా ఎప్పటిలా తొలి కోడికూతకి నిద్ర లేవలేదు. ఆయనకి మెళుకువ వచ్చేసరికి ఏడయింది. అ సమయానికి బాబావారి ఆధ్యాత్మిక గోష్ఠి మొదలవుతుంది రోజూ. ఈ వేళ బాబా వారు నలతగా కనిపించారు. ఎక్కువ సేపు గొయ్యి గదిలోనే గడిపారు.

అయితే ప్రేమాశ్రమం పిల్లలకి ఆధ్యాత్మిక విషయాలు చెప్పలేదనుకోకండి.

కాసేపు ఆధ్యాత్మిక గోష్ఠి జరిపారు. బాబావారి చూపుడు వేలు అక్షర ఫలకం పై కదులుతుంటే, పిల్లలు, పెద్దలు, శ్రద్ధగా గమనిస్తున్నారు. చెప్తున్న సంగతుల్ని ఆకళింపు చేసుకొంటున్నారు.

ఇంతలో దస్తూర్‌కి ఏమయిందోమరి కళ్ళు తిరిగినట్లయింది. కూర్చొన్న చోటే పడిపోయాడు. అపస్మారక దశలో అతన్ని సిద్ధూ ఆస్పత్రికి తీసుకు వెళ్ళాడు. స్పృహలోకి వచ్చేవరకూ దస్తూర్‌ని కంటికి రెప్పలా చూసుకో అని బాబావారు సిద్ధూకి చెప్పారు.

మూడురోజులకి కానీ దస్తూర్ తేలుకోలేదు. కొంచెం కుదుట పడ్డాక బాబా వో పని పూరమాయించారు.

ఇంగ్లాండ్‌కి వెళ్ళమన్నారు. మెహెరాశ్రమంలో తెల్లదొరల పిల్లల్నీ జేర్చు

కోవాలనివుంది.

మంచి ఇంగ్లీషు పోరగాళ్ళని తీసుకురా అన్నారు.

దస్తూర్‌కి బాబా దగ్గరే వుండాలని వుంది.

అవతారుని సన్నిధి వదిలి ఎక్కడికీ వెళ్ళాలని లేదు. మనసులో మాట బాబాకి విన్నవించాడు. 'ఒక్క క్షణం కూడా నిన్ను వదల్లేను. మరి నువ్వు లేకుండా ఇంగ్లాండ్ కెలా వెడతాను, అన్నాడు

బాబా సరే నన్నారు. ఇంగ్లాండ్ యాత్ర రుస్తుమ్‌ని చేయమన్నారు.

సాధక ఆశ్రమంలో నలుగురు ధ్యాన ముద్రలో వున్న సంగతి పాఠకులకి గుర్తుంది కదూ.

మనేకర్, శంకర్‌నాథ్, మెహెర్బాన్‌పూర్, గోపాలస్వామి సాధక ఆశ్రమ సదస్యులు.

ఎవరి గది వారిదే. గది దాటి వాళ్ళు బయటకు రాకూడదన్నది శ్రీవారి ఆజ్ఞ.

బాబావారి గొయ్యి గది ప్రక్కనే కదా - ఈ సాధక ఆశ్రమం వున్నది.

అందువల్ల బాబావారి దివ్యత్వ ప్రభావం సాధకులపై పడుతోంది. రకరకాల అనుభూతులు వారి సొంతం అవుతున్నాయి.

జనవరి 20వ తేదిన మనేకర్ గది బ్రహ్మాండమైన వెలుతురుతో నిండిపోయింది. అతగాడూ వుక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఏదో పిలుపు, రా...రమ్మన్న పిలుపు వినిపించి, బాబాయే పిలుస్తున్నారనుకొన్నాడు. గది దాటి రాకూడదన్న సంగతి మరచి పోయాడు. కళ్ళపై పడ్డ వెలుతురుతో బైర్లు కమ్మినట్లయి బయటకి కదిలాడు. గొయ్యి గది కేసి అడుగులు వేస్తూంటే బాబా వారి కిటికీ దగ్గరకి వెళ్ళేసరికి స్పృహ తప్పింది.

మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాక బాబా నిలదీశారు.

'ఎందుకు వచ్చావు ఇలా' అని అడిగారు.

నువ్వు పిలిచావనిపించింది ప్రభూ... అందుకే వచ్చాను, అన్నాడు.

బాబా ఏమీ అనలేదు. వెనక్కి తిరగమన్నారు.

'గదిలోనే వుండమన్నారు.

గది దాటి రావద్దన్నారు.

"ఎట్టి పరిస్థితుల్లోనూ గది బయటకి రాకూడదు జాగ్రత్త", అని హెచ్చరించారు.

ఈ సంఘటన జరిగిన నాలుగు రోజులకి శంకర నాథ్ తన గది నుంచి వూపుగా బయటకి వచ్చాడు.





బాబా... బాబా.... అంటూ మతి లేనివాడిలా కొండపై తిరగ సాగాడు.

బువాసాహెబ్ ఆ చుట్టు ప్రక్కలే వున్నాడు. అప్పుడు.

శంకరనాథ్‌ని పట్టుకొని, బ్రతిమిలాడుతూ, బామాడుతూ, గదికి తీసుకు వచ్చాడు.

మెహెర్బాన్ సంగతికి వస్తే అతని ధోరణి మరో రకంగా వుంది.

నిమషానికోసారి బావురు మంటున్నాడు. బాబా.. బాబా... అన్న గట్టిగా అరచినట్లు నామ స్మరణ చేస్తున్నాడు. మనేకర్, గోపాలస్వామిల అనుభూతిని మాటల్లో చెప్పలేం.

బాబావారి దివ్యత్వముపై వారికి గురి కుదిరింది.

బాబా ప్రేమా మృత ధారలో పావనమవుతున్నారు.

మనేకర్‌కి మళ్ళీ వెలుతురు కనిపించింది.

అప్పుడు గదిలోనే వున్నాడు.

దీపంకూడా లేదు. చీకటి గది వెలుతురుతో నిండి పోయింది.

ఎంతగా వుందో వెలుతురు తెలుసా మీకు. ఆ వెలుతురులో పుస్తకం చదువుకోవచ్చుట.

ఈ సంగతి బాబాకి చెపితే ఆయనే ఏమన్నారో తెలుసా పాఠక మహాశయా!

ఈ వెలుతురు కనబడటం పెద్ద గొప్ప కాదు.

ఇదేమీ ఆధ్యాత్మికంగా ముందుకు పోవటం కాదు.

సాధకుడిని భగవన్మార్గంలో నడిపించే మాధ్యమాలు ఇవన్నీ.

అయితే వెలుతురు వంటి అనుభూతులకి పొంగిపోకూడదు. వాటికి బానిస కాకూడదు



అని హెచ్చరించారు. మనేకర్, శంకర్‌నాథ్‌లు, మెహెర్బాన్‌పూర్, గోపాలస్వాములు సాధన మొదలుపెట్టి రెండునెలల అయింది అప్పటికి.

మహిళా మండలివారు విడిగా వుంటున్న సంగతి తెలుసు కదా. బాబావారు మహిళా మండలిని ఎప్పుడూ విడిగానే వుంచేవారు. ఏకాంతవాసంలో వున్న బాబావారి దృష్టిని ఆకర్షించడం ఎలాగ!

ఇదొక ధర్మసందేహం.

మెహెరా, నిజా, ఖోర్షేద్‌లు కాసేపు తర్జన భర్జన పడి బాబాకి రోజూ పూలు పంపితే సరి అనుకొన్నారు.

ఎరుపు, పసుపు పూల దండలుచేసి ఖైఖుస్రూ మాసా (మాసా అంటే పిన్ని అనవచ్చు) ద్వారా బాబాకి పంపుతున్నారు.

పూల దండ చూసి బాబా సంతోషించారు.

పగలు తీరికలేనంత పని. వంటావార్పుకే టైమ్ సరిపోవటం లేదు.

మెహెరాశ్రమంలో 170 మంది పిల్లలు వాళ్ళకి వండి వార్చాలి.

మెహెరాబాద్‌లో ఎందరో వుంటున్నారు.

వాళ్ళకీ వంటవండి పెట్టాలి. దీంతో పగలు పూలదండ చేయటం కష్టమవుతోంది. రాత్రి వంటగది సర్దివచ్చాక, అర్ధరాత్రి వరకు కూర్చుని పూలని దండగా కుట్టేవారు. వీళ్ళ వోపిక, బాబా పట్ల ప్రేమ చూసి ఖైఖుస్రూ మాసి ఆశ్చర్య పడింది. వీళ్ళకి బాబా అంటే ఎంత భక్తి అనుకొనేది.

సర్వాంతర్యామి బాబాకి తెలియనిది ఏముంది కనుక.

అయినా ఏదో యధాలాపంగా అడుగుతున్నట్లు మాసిని అడిగారు "ఇంతకు మహిళామండలి వారు ఎప్పుడు నిద్రపోతున్నారా ? లేదా," అని ప్రశ్నించారు.

ఈ అదను కోసమే ఎదురు చూస్తున్నట్లు రపీమని మాసి బదులు ఇచ్చింది.

పూలదండ కట్టి, నిద్రపోయేసరికి అర్ధరాత్రి అవుతుంది బాబా అని చెప్పింది.

ఓహో! అలాగా! అయితే ఈవాళ నుంచి పెందరాళే పడుకోమను,

పూల దండలు వద్దని చెప్పు," అన్నారు.

బాబా సందేశాన్ని ఖైఖుస్రూ మాసి, మెహరా చెవిని వేసింది.

బాబా వారు మహిళా మండలి యోగక్షేమాలు కనుక్కొంటున్నారు.

వాళ్ళ ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు చెప్పేది ఖైఖుస్రూ మాసి.

పురుష మండలివారిలాగ, స్త్రీ మండలి కూడా బాబా ఆజ్ఞకి బద్ధులే.







బాబా గీసిన గీత దాటకూడదు.

పురుష మండలివారు అయితే ఏదో పని మీద కొండపైకి వస్తూ పోతుంటారు.

పాపం మహిళా మండలి వారికి ఆ స్వేచ్ఛ లేదు.

స్నానాల గది దగ్గర వాళ్ళ బస. వాళ్ల ఇంటి చుట్టూరా తడికలతో ప్రహరీ.

అది దాట కూడదు.

ఒక విధంగా చెప్పాలంటే వాళ్ళ గదుల్లో బందీలు మహిళా మండలివారు. మెహెరాపైనైతే బాబావారు ఇంకొన్ని ఆంక్షలు పెట్టారు. నువ్వు ఏ పుస్తకం చదవ కూడదు అన్నారు. కలం, పెన్సిలు చేత బట్టి ఏమీ వ్రాయకూడదన్నారు. ఎందుకు బాబా! నేనేం చేసేను అని మెహెరా ఏనాడూ అడగలేదు సరికదా.. ఎంతో సంతోషంగా కన్పించేది. మెహెరా జీవిత ధ్యేయమల్లా ఒక్కటే- బాబావారు చెప్పిన ప్రకారం నడుచుకోవటం. అంతే. మరేమీ తెలియదు. మెహెరానే. ప్రియతమ ప్రభువు ఇచ్చనే తన ఇచ్చ. ప్రభువుకి నచ్చే పని చేయటమే వో మదురానుభూతి అనుకొన్న ధన్యజీవి.

జవరి 23వ తేదీనాటికి బాబా ఉపవాస దీక్ష పట్టి రెండు నెలలు అయింది.

బహుశా ఇది శుభ సమయమనుకొన్నారేమో. ఆవేళ్టి నుంచి కాఫీ మానేసేరు. ఇరవై ఎనిమిది రోజులపాటు పాలు కూడా ముట్టనన్నారు. ఎప్పుడైనా కాసిని వేడినీళ్ళు తీసుకొనేవారు. టీ తీసుకొనేవారు. మనం త్రాగే స్ట్రాంగ్ టీకాదు. పేరుకే తేనీరు అది. టీ వాసన వచ్చే వేడినీళ్ళు అని అనవచ్చు. వేడినీళ్ళు వో ఫ్లాస్కులో, టీ మరో ఫ్లాస్కులో మెహెరా ఉదయాన్నే నింపేది. ఆ రెండు ఫ్లాస్కుల్ని లాహూ బాబా దగ్గరకి తెచ్చేవాడు. లాహు పెద్ద వాడేమీ కాదు. చిన్ని కుర్రాడే. అయితేనేం యుగపురుషుడికి సేవ చేసే భాగ్యం లభించింది. ఇది అతని పూర్వజన్మ సుకృతం అనుకోవాలి. ***(సశేషం)***

# సద్గురువు సందేశం

**-మల్లాది కృష్ణానంద్**

మీకు తెలుసా? ఒక చక్రవర్తి రాజ్యం ఎంత విలువైందో? ఈ కథ గురించి మీరెప్పుడైనా విన్నారా? ఈ కథ చాలా బాగుంటుంది. మన జీవితాల్లోని అనేక అంశాలను ఈ కథలో స్పృశించడం జరిగింది. ఓ సందర్భంలో మెహెర్‌బాబా చెప్పిన విషయాలను, బాబా భౌతిక దేహ త్యాగానంతరం, మెహెరాజాద్‌లో, బాబా మండలి సభ్యుడు సో॥ ఏరుచ్ తనను కలిసిన బాబా ప్రేమికులతో ఆనాటి విషయాలను ఇలా చెప్పారు. **ఇక ఆయన మాటల్లోనే.....**

●●●

ఒక సద్గురువుతో సాంగత్యం లభించడం అనేక జన్మల – పుణ్య ఫలం. మెహెర్‌బాబా చెప్పినట్లు, ఈ భూమ్మీద ఐదుగురు సద్గురువులు మాత్రమే ఉంటారు. ఏక కాలంలో, ఐదుగురికి మించి సద్గురువులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరని, మెహెర్‌బాబా చాలా స్పష్టంగా పలుమార్లు చెప్పారు. ఈ భూమ్మీద ఐదుగురు సద్గురవులు ఉండటమే చాలా గొప్ప విషయమైతే, ఆ ఐదుగురిలో ఒక గురువు ఒక చక్రవర్తి రాజ్యంలో ఉండటమనేది ఇంకా ఎంతో గొప్ప విషయం. ఇదిలాఉంటే, ఆ చక్రవర్తికి కూడా సద్గురువు యొక్క విశిష్టత, ప్రాముఖ్యం, గొప్పదనం– లాంటివి బాగా తెలిసినవైడైతే, ఆ చక్రవర్తి ఎంత అదృష్టవంతుడో కదా! అలాగే అతడి రాజ్యం కూడా సుభిక్షంగా ఉంటుందని, ప్రజలెంతో అదృష్టవంతులని చెప్పుకోవచ్చు.

ఇది ఇలా ఉంటే, తన రాజ్యంలో – ఒక సద్గురువు ఉన్నారన్న విషయం చక్రవర్తి చెవిన పడింది. తన రాజ్యలో 'సద్గురువు' ఉండటమంటే ఎంతో విశేషం కదా అని చెప్పి, ఒక రోజున చక్రవర్తి తన రాజ కుటుంబీకులు, బంధువులు మిత్రులందరితో కలిసి – ఆ సద్గురువు దర్శనార్థం బయల్దేరాడు.

చక్రవర్తి చాలా తెలివైనవాడు. తన శక్తి– యుక్తులు, మణి–మాణిక్యాలు, లెక్కలేనంత ఆస్తులు– సద్గురువును ఏ మాత్రం ఆకర్షించవని చక్రవర్తికి ముందుగానే తెలుసు. సద్గురువులు – సహజసిద్ధంగా, నిజాయితీతో– ప్రేమతో– నిరాడంబరంగా ఉంటేనే– వారి మనస్సును ఆకర్షించవచ్చని చక్రవర్తి ముందుగానే భావించి, సద్గురువు దర్శనార్థం వెళ్ళినప్పుడు, సద్గురువు ఆశ్రయానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో తన అశ్వ, గజ బలాలన్నింటినీ ఆపివేసి, తన అనుచరగణం, బంధు, మిత్రులతో కలిసి–





నిరాడంబరంగా నడుచుకుంటూ సద్గురువు ఆశ్రమానికి వెళ్ళాడు. ఆ ఆశ్రమం బైట ఉన్న కాపలాదారు చక్రవర్తి బృందాన్ని ఆపి, మీరెవరు? ఎందుకు వచ్చారనే ప్రశ్నలు వేశాడు. 'నేను ఈ రాజ్యానికి చక్రవర్తిని– సద్గురువు దర్శనార్థం వచ్చాను. దయచేసి ఆయన దర్శనం ఇప్పించండి అని వినయపూర్వకంగా తన కోరిక చెప్పాడు. సద్గురువు నుంచి పిలుపు వచ్చేవరకు– ఆశ్రమం బైటనే చక్రవర్తి, ఆయన బృందం వేచి ఉన్నారు.

ఆ తర్వాత సద్గురువు దర్శనం దూరం నుంచి నిలబడే చేసుకుంటూ, తన రాజాస్థానంలోని అధికారులను, బంధువులను ఒక్కొక్కరినే చక్రవర్తి సద్గురువుకు పరిచయం చేశాడు. సద్గురువు చాలా సంతోషించాడు. ఆ తర్వాత చక్రవర్తిని– ఆయన బృందంలోని సభ్యులందరినీ కూర్చోమని సద్గురువు ఆదేశించాడు. ప్రాపంచిక విషయాలకు సంబంధించి– కుశల ప్రశ్నలు అనేకం ఆయన వేశాడు. మీకు తెలుసు – సాధారణంగా సద్గురువులు పెద్దగా ఆధ్యాత్మిక ప్రసంగాలు చేయరు. ఏదో మిషతో– ఏవేవో మాట్లాడుతూ– మీ ఆరోగ్యం – పిల్లలు – ఇలాంటివి మాట్లాడుతూ ఆ మాటల్లోనే – కొన్ని నిజాలు– మన నుంచి వారు గ్రహిస్తారు– అని ఏరుచ్ తన అనుభవంతో చెప్పారు.

అలాగే, ఇక్కడ కూడా సద్గురువు– చక్రవర్తికి ఎంతమంది భార్యలున్నారు, పిల్లలెంతమంది? కడపటి యుద్ధం ఎప్పుడు చేశారు? రాజ్యంలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? తన దగ్గరకు వచ్చేటప్పుడు – ప్రయాణం సుఖంగా సాగిందా? ఇదిగో– ఇలాంటి కుశల ప్రశ్నలు సద్గురువు వేశాడు. చక్రవర్తి కూడా చాలా వినయంగా, వినమ్రతతో, సద్గురువుకు సమాధానిమిచ్చాడు. అయితే, చక్రవర్తి సద్గురువుకు నమస్కరించి, ఆయన దగ్గరేమైనా ఆధ్యాత్మిక సందేశం విందామని, తెలుసుకుందామనే ఆశయంతో ఎంతో శ్రద్ధతో ఇక్కడకు వచ్చాడు. అయినా, సద్గురువు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్తూ– ఆయన తృప్తిపరుస్తున్నాడు. ఇలా చాలాసేపు గడిచింది. చివరకి, ఇక ఈ కార్యక్రమానికి ముగింపుగా– సద్గురువు లేచి నిలబడి సెలవు ప్రకటించాడు. క్షేమంగా వెళ్ళమని ఆశీస్సులిచ్చాడు. ఇది గురువు ఆజ్ఞగా భావించి, చక్రవర్తి, ఆయనతోపాటు వచ్చిన వారందరూ లేచి నిలబడ్డారు. చక్రవర్తి వెళ్ళబోయే ముందు, సద్గురువుకు రెండు చేతులూ జోడించి, **"తమరి సందేశ వాక్కులు"** అంటూ– ఏమైనా సందేశం ఇప్పించమని చక్రవర్తి సద్గురువును వేడుకున్నాడు.

**ఓ– నా సందేశం కావాలా?** అని సద్గురువు నవ్వుతూ నాకు గుర్తున్న ఒక కథ చెప్తాను– శ్రద్ధగా ఆలకించమని చక్రవర్తి బృందంతో అన్నాడు. నీవు మంచి వేటగాడవనుకుంటాను? అని సద్గురువు చక్రవర్తిని ప్రశ్నించాడు. అవును – వేట నాకు ఆరోప్రాణం అని చక్రవర్తి సమాధానమిచ్చాడు. నే చెప్పబోయే కథకూడా – ఒక మంచి

వేటగాడైన – ఒకానొక చక్రవర్తి గురించే చెప్తున్నానని సద్గురువు కథ చెప్పడం ప్రారంభించాడు.

మంచి వేటగాడైన– ఆ చక్రవర్తి రోజంతా అడవి మృగాల వేటలో ఉన్నాడు. తన లక్ష్యం నెరవేరకపోయేసరికి, చక్రవర్తి, ఆ రోజంతా, అవిశ్రాంతంగా వేటలోనే ఉన్నాడు. అలా అడవిలో వేటాడుతూ, వేటాడుతూ– చక్రవర్తి చివరికి తన సైనికాధికారులను విడిచి సుదూరంగా అడవిలో ఎక్కడికో వెళ్ళిపోయాడు. చక్రవర్తితో వచ్చి సైన్యానిది ఒకదారి, చక్రవర్తిది మరోదారి అయింది. ఎడారిలాంటి ప్రాంతంలో చక్రవర్తి ఒంటరి వాడైపోయాడు. తాను లక్ష్యంగా పెట్టుకున్న మృగం చేజారిపోయింది. చక్రవర్తి బాగా అలసిపోయాడు. తానెక్కడ ఉన్నాడో కూడా అతనికి తెలియని పరిస్థితి. తన రాజ్యం పరిధులు కూడా దాటాడు. దప్పికతో, అలసటతో చక్రవర్తి నేలకొరిగాడు. చాలా కష్టంతో మూలుగుతూ– నేలపై ప్రాకుతున్నాడు. ఇలా ఉన్నప్పుడు– దూరంగా – మంచినీళ్ళ కొలను ఉన్నట్లు చక్రవర్తి కంటబడింది. తీరా అక్కడకు ప్రాకుతూ– ప్రాకుతూ, ఎంతో శ్రమపడి వెళ్ళాక, అది కేవలం ఎండమావని తెలిసింది. ఆ క్షణంలో చక్రవర్తి బాగా అలసిపోయాడు. ఇక ఏమాత్రం ముందుకు సాగలేని పరిస్థితిలో ఉన్నాడు.

ఏ క్షణంలోనైనా ప్రాణం వదిలేసే పరిస్థితి అది.

ఇదిగో, ఆ సమయంలో – ఒక కుండ నిండా చల్లని నీళ్ళు తీసుకుని – **'నేను'** ఆ చక్రవర్తి ఎదుట ప్రత్యక్షమయ్యాను– అని సద్గురువు చెప్పాడు.

నేను చక్రవర్తికి. మంచినీళ్ళు ఇస్తాను– కానీ – అందుకు తగిన మూల్యం చెల్లించాలని షరతు విధించాను – అని సద్గురువు తన కథ ఇంకా ఇలా కొనసాగించాడు. **"నేను ఈ రాజ్యానికి చక్రవర్తిని. మీరు ఇచ్చే మంచినీళ్ళకు వెల ఎంత చెల్లించమంటే– అంత చెల్లిస్తాను"– అని మూలుగుతూ** చక్రవర్తి జవాబిచ్చాడు.

ఓ అలాగా!– నీ రాజ్యంలో సగభాగం – ఇవ్వాలని– నేను షరతు విధించాను. రాజ్యంలో సగ భాగమా? అని చక్రవర్తి అడిగాడు. అలాగే, తీసుకోండి. కానీ, మంచి నీళ్ళు దయచేసి ఇప్పించండి– అని చక్రవర్తి ప్రాధేయపడ్డాడు.

మంచినీళ్ళు త్రాగి, చక్రవర్తి బలం పుంజుకున్నాడు. నేను అతని దగ్గరే వేచి ఉన్నాను. ఆ తర్వాత – తానెక్కడ ఉన్నాడో – తన రాజ్యానికి ఎలా చేరుకోవాలని నన్నడిగితే, అందుకు కొన్ని కొండ గుర్తులు చెప్పాను– అని సద్గురువు చెప్పాడు.

మంచి నీళ్ళు తృప్తిగా త్రాగిన చక్రవర్తి చాలా బలంగా, చురుకుగా ఉన్నాడు. వేగంగా నడుస్తున్నాడు. అయితే, కొంతసేపయ్యేసరికి చక్రవర్తికి 'మూత్ర విసర్జన చేయ్యాల్సి వస్తుంది. కానీ, చక్రవర్తి తన దేహం నుంచి మూత్ర విసర్జన చేయడం చాలా





కష్టమౌతుంది. అయినా, చక్రవర్తి ప్రస్తుతానికి ఓపికగానే ఉండడంతో తన నడక కొనసాగించాడు. మళ్ళీ కొద్దిసేపటికే మూత్రవిసర్జన తప్పనసరి అవుతుంది. ఈపాటికి, తన రాజ్యంలో ప్రవేశించినట్లు చక్రవర్తి గుర్తించి చాలా సంతోషించాడు. కానీ మూత్రవిసర్జన అవసరం ఇంతక్రితం కంటే అధికమౌతుంది. కడుపునొప్పి తట్టుకోలేకపోతాడు. మూత్ర విసర్జన లేకపోవడంతో దేహంలో విషపదార్థాలు తలెత్తుతాయి. కడుపులో నొప్పి ఎక్కువ అవుతుంది. దిక్కుతోచని స్థితిలో అగమ్యగోచరంగా ఉంటుందతనికి. మనస్సుకు ఏమీ పాలుపోదు. ఆ నొప్పి తట్టుకోవడం కంటే– మరణమే మేలని– చక్రవర్తి భావిస్తాడు.

ఇదిగో– ఆ సమయంలో నేను తిరిగి ఆతని ఎదుట ప్రత్యక్షమయ్యాను – అని సద్గురువు అన్నాడు. **"నీ బాధ ఏమిటి?"** అని నేను చక్రవర్తిని ప్రశ్నించాను.

నన్ను చూడగానే– పరమానంద భరితుడైన చక్రవర్తి – మూత్రవిసర్జన చేయలేకపోతున్నాను. విపరీతమైన నొప్పితో బాధపడుతున్నానని– సమాధామిచ్చాడు.

అంతేనా! అందుకు నా దగ్గర మంచి మందు ఉంది– అని నేనన్నాను.

అయ్యా! దయచేసి, ఆ మందు ఏమిటో వెంటనే నాకిప్పించండి. మీరేమి అడిగితే, దాన్ని తక్షణం మీ ముందుంచుతానని– చక్రవర్తి– నాతో ప్రాధేయపడ్డాడు. ముందుగా నాకు నొప్పి తగ్గించే మార్గం చూపండన్నాడు.

నీ రాజ్యంలో మిగిలిన సగభాగం నాకు చెల్లించాలి– అని కఠిన షరతు విధించాను. అలాగే– తీసేసుకోండి. కానీ – నా ప్రాణం రక్షించండి– నా సర్వస్వం మీరు తీసేసుకోండి. కానీ – నా ప్రాణం మాత్రం దయచేసి కాపాడండి– అని చక్రవర్తి వేడుకున్నాడు.

**"నేను ఆతనుపడే బాధ నుంచి తప్పించాను"** – అని సద్గురువు తన కథ ముగించాడు.

ఇదీ కథ.

ఆ తర్వాత రాజ్యంలేని చక్రవర్తి బ్రతకడానికై అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

ఈ కథ చెప్పిన సద్గురువు – చక్రవర్తికేసి చూస్తూ– ఇదే నేను నీకు ఇచ్చే నా సందేశం అని అన్నాడు.

**నీతితో, నిజాయితీతో నీ విధులు నీవు నిర్వర్తించు. అదే సమయంలో,**

**నీ రాజ్యంలో సగభాగం – విలువ– నీ దేహంలో ఉన్న నీటితో సమానం.**

**మిగిలిన సగ రాజ్య భాగం – నీ దేహం నుంచి విసర్జించే నీటితో సమానం** అని

**సద్గురువు తన సందేశాన్ని చక్రవర్తికి ఇచ్చాడు.** అంతే కదా!!



## కారే రాజులు, రాజ్యముల్ ..

# కల్చూరీ డైనాస్టీ

ఇటీవల 41వ అమరతిథి రోజున మెహెరాబాద్‌లో భావూజీ తన ప్రధానోపన్యాసానికి ముందుగా, **కల్చూరీ రాజవంశీయులు**..ఎక్కడ.. లేచి నిలబడండి, అన్నారు. అలా నిల్చున్నవారిని వేదికపైకి రమ్మని, తన ఆలింగనం ఇచ్చారు. అలా వేదికపైకి పిలిచినవారిలో మల్లాది రామారావు, నూ ఢిల్లీ కూడా వున్నారు. ఐతే, శ్రీ మల్లాది వేదిక పైకి వెళ్ళలేదు. అంత బిజీ సమయంలోకూడా తాను పిలిచినా వేదికపైకి శ్రీ మల్లాది రాలేదని తన తదుపరి ప్రసంగ సమయంలో ఆయన్ని నిలుచోమని, కల్చూరీ వంశీయునిగా పరిచయం చేసుకోమని భావూజీ ఆదేశించారు. శ్రీ మల్లాదిని తన పొడవాటి మీసాలను మెలిపెట్టమన్నారు. ఇదంతా సభికుల్లోవున్న బాబా ప్రేమికులు చాలామందికి బోధపడలేదు. భావూజీ ఏమిటి? ఇలా కల్చూరీ డైనాస్టీ అంటున్నారని అవాక్కయ్యారు. ఈ విషయమై బాబా ప్రేమికులు ఈ డైనాస్టీ గురించి మరింత వివరంగా చెప్పండని భావూజీని అడగడానికి సాహసం చేసినా పలు కారణాలవల్ల వారి ప్రశ్న ప్రశ్నగానే నిలిచిపోయింది. మాకున్న సమాచారం మేరకు, నాటి సభికులందరి మదిలో దాదాపు ఇదే ప్రశ్న , సరైన సమాధానం లేకుండా శేషంగానే వుండింది. ఇంతకీ విషయమేమంటే, **10, 11 శతాబ్దాలలో కల్చూరీ రాజవంశీయులు** గొప్ప పరాక్రమవంతులుగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రాజధానిగా చేసుకుని దక్షిణాదినగల ప్రస్తుత కర్నాటక రాష్ట్రం దాకా పాలించారు. కల్చూరీ చక్రవర్తులకి పెద్ద పొడవాటి మీసాలు బాకుల్లా వుండేవిట.కానీ నేడు ఆ రారాజులు లేరు. రాజ్యాలు కనుమరుగయ్యాయి. చిన్నా చితక పొట్ట చేతబట్టుకుని చాతనైన పనులు చేసుకుంటూ ఉపాధులు వెదుక్కుంటూ తలా ఒక ప్రాంతానికి చేరుకున్నారు. భావూజీ ఈ విషయాన్నే తన సహజ సున్నిత హాస్య ధోరణిలో ప్రస్తావిస్తూ, **రాజులు రాజ్యాలు అశాశ్వతం. సర్వేశ్వరుడైన అవతార్ మెహెర్‌బాబా, ఈ యుగావతారుడు, భగవంతుడు ఒక్కడే సత్యం. మిగిలినదంతా మిధ్య, మెహెరుడిని నమ్ముకుని, ఆయన సేవలో తరించండని స్పష్టంగా బాబా ప్రేమికులకు పిలుపు ఇచ్చారు.** తరచు భావూజీ తన ప్రసంగాన్ని ఇలాగే ప్రారంభిస్తారు. ఏమిటబ్బా ఈయన చెబుతున్నది అని చాలా మంది అనుకోవడమూ కద్దు. కొన్ని సందర్భాలో భావూజీ ప్రసంగాలను నెంపాదిగా ఆలోచించాల్సిందే...

**- మల్లాది..**





# న మే భక్తః ప్రణశ్యతి




**అ**వతారుని సేవలో తరించి, ధన్యులైన ఓ 50 మంది బాబా ప్రేమికుల విశేష జీవన రేఖా చిత్రాలతో కూడిన ఒక చక్కని గ్రంధాన్ని **న మే భక్తః ప్రణశ్యతి** పేరిట - పలువురి బాబా ప్రేమికులకు, ముఖ్యంగా యువతరానికి ఉపయోగపడేలా,300 పుటలతో, రాయల్ సైజులో (సావనీర్ పుస్తకం సైజు) మెహెర్‌బాబా మాస పత్రిక రూపొందించింది.

**కాగా, ఈ పుస్తకం అమరతిథి వేడుకలలో, జనవరి 31న** ఆవిష్కరింపజేయాలని భావించినా అనివార్యకారణాలవల్ల సాధ్యపడలేదు. త్వరలో మీ ముందుకు రానున్న ఈ అపురూప గ్రంధాన్ని బాబా ప్రేమికులందరూ ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

***- ఎడిటర్, మల్లాది కృష్ణానంద్.***

## విజ్ఞప్తి
## ఎర్ర అక్షరాల అడ్రస్సులు

ఎర్ర అక్షరాల అడ్రస్సులతో గత ఆరు నెలలుగా మెహెర్‌బాబా సంచికలు సుమారు 200 మందికి పైగా పంపుతున్నాము. **వాటినన్నింటినీ మార్చి 2010 నుండి నిలుపుదల చేయవలెనని నిర్ణయించినట్లు తెలియజేస్తున్నాం.**

ఆయా అడ్రస్సులు సరైనవో కావో? పుస్తకాలు సక్రమంగా బట్వాడా అవుతున్నాయో? లేదోనన్న మీమాంశ కూడా మాకు కల్గింది. మీ అడ్రస్సు స్లిప్పులు సరిచూసుకుని, వాటిలో ఏమైనా తప్పొప్పులుంటే మాకు తక్షణం తెలియపరచవల్సింది. మీ పోస్టలు పిన్ కోడ్ కూడా తెలియజేయవల్సింది.

**మాఅడ్రస్సు** : ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ, సికింద్రాబాద్-500087 ఫోన్:99595-53218, ఇమెయిల్: krishnanandm@yahoo.com.

# కోఠి సెంటర్‌లో

**బాలల ప్రత్యేక కార్యక్రమం**

అవతార్ మెహెర్‌బాబా 116వ జన్మదిన వేడుకల సందర్భముగా స్థానిక కోఠీ సెంటర్‌లో జనవరి 14, సంక్రాంతి పండుగ రోజున సాయంత్రం 6 నుంచి 8 గంటలదాకా బాల బాలికల ప్రత్యేక కార్యక్రమం కడు వేడుకగా జరిగింది. దీనిలో 3 సంవత్సరాల వయస్సు నుండి 12 సంవత్సరముల లోపు వయస్సుగల బాల బాలికలు 30 మంది పాల్గొన్నారు. పాటలు, పద్యాలు, నాటికలు (లఘు) జానపద నృత్యాలు మొదలగునవి బాలలు చాలా చక్కగా చేశారు. మెహెరా- మెహెర్‌లోని కొన్ని మధురాంశాలతోపాటు కృష్ణావతారుడు మెహెర్‌బాబాగా బాలలు పలు ప్రాతలు పోషించారు. మెహెర్ రిషిక సంధానకర్తగా వ్యవహరించింది. శ్రీ కొంకిమళ్ళ హనుమంతరావుగారు పిల్లలందరికీ బహుమతి ప్రధానం చేసారు.

## నిర్యాణం

శ్రీ చాగంటి సుబ్బారావు గారి సతీమణి శ్రీమతి చాగంటి రంగనాయకమ్మ జనవరి 15న సాయంత్రం 5 గంటలకు బాబాలో ఐక్యమయ్యారు. ఆమె మెహెర్‌బాబాను మూడు సార్లు దర్శించుకున్నారు. మౌనంగా బాబా నామం జపిస్తూ ఆమె తన తుదిశ్వాస విడిచారు. శ్రీ చాగంటి సుబ్బారావు రాష్ట్ర ప్రభుత్వంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తూ పలు జిల్లాలలో బాబా సెంటర్లు నెలకొల్పారు. ఆయన అమెరికావంటి పాశ్చాత్య దేశాలలో విస్తృతంగా పర్యటించి బాబా ప్రేమికులకు భగద్వచనం, అవతారుని ప్రవచనాలను వినిపించారు. భగవద్గీతను పోలిన మెహెర్‌గీతను ఆయన రాశారు. శ్రీ చాగంటి ప్రముఖ వక్తగా , పెక్కు గ్రంధాల రచయితగా పేరెన్నికగన్న తొలితరం బాబా ప్రేమికులు. వారి కుమార్తె శ్రీమతి లక్ష్మీ క్రిష్ణమూర్తి తమ తల్లి తండ్రుల అడుగుజాడల్లో బాబా నామవ్యాప్తికి కృషి చేస్తున్నారు. .

## నిర్యాణం

సో॥ పోగాకు నర్సయ్య పటేలు(92) ప్రప్రధమ అవతార్ మెహెర్‌బాబా సెంటర్ అధ్యక్షులు (స్వాతంత్ర్య సమరయోధులు.) 04.12.2009 ఉదయం 10 గంటల సమయంలో బాబాలో ఐక్యమైనారు. వారి ఆత్మశాంతికోరకై 13.12.2009 ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరుక మెహెర్‌బాబా సత్సంగ్ కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ బండవరం రంగనాధస్వామి తెలిపారు.





# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.
4. జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.
5. వార్షిక సభ్యత్వం రూ.100/-
6. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.
7. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**

## ఆకుపచ్చని అడ్రస్సులు

జీవిత సభ్యత్వం మొత్తంలో సగం అంటే రూ.500/- మాత్రం చెల్లించిన వారందరికీ ఆకుపచ్చని రంగు అడ్రస్సు స్లిప్పులు అంటించి సుమారు నూరుమందికి పైగా మెహెర్‌బాబా సంచికలు పంపుతున్నాం. ఈ మాదిరిగా కొందరి విషయంలో ఆరేడేళ్ళగా ప్రతినెలా పత్రికలు పంపుతున్నాం. దయచేసి బాబా ప్రేమికులు వారి రెండవ విడత రూ.500/- కూడా పంపి పత్రిక పురోభివృద్ధికి సహకరించవల్సిందిగా విజ్ఞప్తి.

**మే 2010 లోగా రెండవ విడత జీవిత సభ్యత్వం చెల్లించనివారి నగదును వార్షిక సభ్యత్వంగా పరిగణించాలని ప్రతిపాదించడమైంది.**

**- ఎడిటర్.**

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

సహజంగా అతడు ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా ఉండును. కొంచెం కవ్విస్తే చాలు అతడు హుషారుగా నవ్వును. శబ్దముయొక్క శరీరము యొక్క లయ తాళాలంటే అతనికి చాలా యిష్టం. మెడలో ఒక కిరసనాయిలు డబ్బా వేళ్ళాడుతూ లేందే అతను సాధారణంగా కనబడడు. ఆ డబ్బా అతడు వాయిస్తూ శబ్దానికి తగినట్లు విపరీతంగా నృత్యం చేయుచుండును. ఆ డబ్బా అంటే అతనికెంత యిష్టమంటే అతనివల్ల ఏ చిన్న లోపము వచ్చినా ఆ డబ్బాలాక్కుంటామని భయపెడితే వెంటనే అది సరిదిద్దుకొనును.

ఈ ఆశ్రమం యెత్తివేసినతరువాత పుంజియా రాహూరికి పంపబడెను. ఆ డబ్బా అతనితోటే ఉంచుకొని బాబా పేరు గట్టిగా అరుస్తూ నాట్యము చేయును. రాహూరిలో వచ్చిన పెద్దవరదలో పాపం అతడు అర్ధంతరంగా చనిపోయెను. 1946 సంవత్సరము నవంబరు 18వ తేదీన హఠాత్తుగా తుఫానువచ్చినది. దాని వలన అక్కడి నది పొంగి గట్లు తెగి ఊరి మీద పడగా రాహూరి సగం గ్రామం పూర్తిగా నాశనమైపోయినది. వరద నీరు తీసేసిన తరువాత బజారులో ముక్కుమూసికొని కూర్చున్నట్లే ఉండి చనిపోయిన పుంజియా కనుగొనబడెను. వరద నీటిలో ఆడుకొనుచుండెను కాబోలు. ముక్కుదాకా నీరువచ్చేసరికి ముక్కు మూసుకొని కూర్చుండి తనప్రాణం రక్షించుకొందామని కూడా అతడేమీ ప్రయత్నం చేసినట్లు కనపడదు. ఒకరాత్రి అరుగుకు జేరబడి అలాగే కూర్చొనియుండెను. అతని శిరముమీద 15 అడుగుల యెత్తున నీరు ప్రవహించినది.

రాహూరిలో నివసించుచున్న బాబా శిష్యుడొకడు ఈ వరదలో మూడు రోజులు కుటుంబంతో కూడా తన యింటి కప్పుమీద ఉండిపోయెను. అతడు ఈ పుంజియా మరణించిన సంగతి చెప్పెను. కొద్ది రోజులముందే పుంజియా తనవదకు తలనొప్పిగా నున్నదని వచ్చి అది తగ్గుటకు తానిచ్చిన మందు తీసికొని ఒక కప్పు టీకూడా త్రాగెనట. బాబా వద్దకు పోయెదవా అని అడుగగా పుంజియా "అవును త్వరలోనే బాబావద్దకు పోవుచున్నానని" జవాబు చెప్పెనట.

పుంజియా కాక ఇంకా చాలామంది ఉన్నారు. ఒకనాడు గులామ్‌హుస్సేన్ రాత్రి కావలికాసే ఒక యువకుణ్ణి హడలగొట్టెను. దగ్గరకువచ్చి అడుగో సైతాన్, ఎంత పెద్దగా పెరిగేడో అని చూపించి బెదరగొట్టెను. ఫకీర్ బువాకి సాసరంత సైజులో తలమీద సొట్టఉన్నది. ఇదివరలో ఎప్పుడో తల బ్రద్దలయేలా దెబ్బ తగిలింది. ఇతడప్పుడప్పుడు ఆశ్రమవాసులను కొట్టుచుండేవాడు. ఒక మారు అతడు పండ్లికిలిస్తూ బైదుల్ దగ్గరకు వెళ్ళి ఇంతమన్ను నెత్తి మీద పోసుకో. రక్తం ఆగిపోతుంద"ని చెప్పి చక్కాపోయాడు.

ఇంకా ఎంతో మంది ఉన్నారు. కాని వాళ్ల గుణగణాలు ఇక్కడ వ్రాయవలసినంత





ముచ్చటగా ఉండవు. వాళ్లని గురించి వివరాలు తెలుసు కొనగోరువారు అనుబంధము నందు రాహూరిక్రిందచూస్తే వారి గురించి సంక్షిప్తంగా వర్ణించబడియుండును.

1937 ఏప్రిల్ ఆఖరున అనేక కారణాలచేత మెహెరాబాద్‌కి ఆశ్రమం మార్చవలెనని బాబా నిశ్చయించారు. కొత్తచోట అన్ని ఏర్పాట్లు జరిగి అంతా యధావిధిగా నడుస్తోందనగానే బాబా ఆశ్రమవాసులతో తన దిన చర్య ప్రారంభించారు. ఆశ్రమంలో ప్రధానమైన వ్యక్తి మహమ్మదు. ఆతనిమీదే బాబా తన కార్యములను. కేంద్రీకరించెను. ఈ విధంగా ఏకాగ్రంగా ముఖ్యంగా మహమ్మదు మీద శ్రద్ధ తీసికొని చేసే పనులన్నీ ఆగస్టులో బాబా ఫ్రాన్సు వెళ్ళేవరకు జరిగినవి. ఆ తరువాత జరిగిన పనులేమిటో ఒకదాని తరువాత నొకటి వివరించి వ్రాయాలంటే సాధ్యంకాదు. ఎందుచేతననగా బాబా లేనప్పుడు ఆశ్రమ కార్యముల చరిత్ర ఎవరూ వ్రాసిపెట్టి ఉంచలేదు.

1937 ఆగస్టులో బాబా ఇండియా వదలి ఫ్రాన్సుకి పయనమైరి. రాహూరి ఆశ్రమ కిరీటంలో కోహినూర్ వజ్రం అనదగిన మహమ్మదు బాబా వెళ్ళిన తరువాత సెప్టెంబరులో ఫ్రాన్సుకి వెళ్ళెను. అప్పటినుండి 1938 శరదృతువులో రాజాగోపీచంద్ నాటకం ఆడేవరకు బాబా అప్పుడప్పుడు మాత్రం ఈ పిచ్చి ఆశ్రమం పనులు చూస్తుండేవారు.

తరువాత పదునాల్గు మాసముల ఆశ్రమ చరిత్ర బాబా అక్కడ ఉన్నదీ లేనిదీ చూపుతూ టూకీగా ఈ క్రింద కనపరుచు చున్నాము.

1937 ఆగస్టు నుండి నవంబరు వరకు - బాబా ఫ్రాన్సులో ఉన్నారు. మహమ్మదు ఫ్రాన్సుకి తీసికొనిపోబడెను. మెహెరాబాద్‌లో ఆశ్రమం ప్లీడరు ఆధ్వర్యంలో నుండెను.

1937 నవంబరు చివర- బాబా మెహెరాబాదుకు తిరిగివచ్చిరి. కొద్దివారములు పిచ్చి ఆశ్రమంలో బాబా గాఢముగా పనిచేసిరి.

1937 డిసెంబరు - బాబా తొమ్మిదిరోజులు పర్యటనకై గుజరాత్ వెళ్ళిరి. ఆశ్రమం మామూలుగా సాగుచున్నది.

1938 జనవరి నుండి మార్చి మాసం మధ్య వరకు - బాబా మెహెరాబాదుకి తిరిగివచ్చి యధాప్రకారంగా మహమ్మదుమీద తన పనిని కేంద్రీకరించి ఆశ్రమ కార్యములు జరుపుచున్నారు.

1938 మార్చి మధ్యనుండి జూన్ మధ్య వరకు- మహమ్మదుతో సహ బాబా పంచగనిలో నున్నారు. ఆశ్రమం మెహెరాబాదులో యాధావిధిగా జరుగుచున్నది.

1938 జూన్ మధ్య నుండి సెప్టెంబరు 25 వరకు- బాబా అహమదునగర్ నుండి తిరిగి మెహెరాబాద్‌కు వచ్చిరి. ఆశ్రమంమీద వారి శ్రద్ధ తారస్థాయినందుకున్నది "రాజా గోపీచంద్" అను నాటకము ఆశ్రమవాసుల చేత 25 సెప్టెంబరు 1939 తేదీని వేయించిరి.

***(సశేషం)***

# జీవిత సభ్యత్వం

## 2010 జనవరి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | Feb-10 | Myadam Narasimhulu KAMAREDDY | 250/- |
| 2 | Feb-10 | Mukku Laxminarayana, RAJAHMUNDRY | 500/- |
| 3 | Feb-10 | Vadde Pasupathinadh, | 200/- |
| 4 | Feb-10 | Sita Kalyani V, | 500/- |
| 5 | Feb-10 | Korada Jaggaiah Setty, LAVERU, | 1000/- |
| 6 | Feb-10 | G. Satyanarayana | 500/- |
| 7 | Feb-10 | K.KRISHNA, MOTHUKURU , | 1000/- |
| 8 | Feb-10 | Raja. A, AMALAPURAM | 500/- |
| 9 | Feb-10 | G. Aravinda raj, | 500/- |
| 10 | Feb-10 | Adi Sheshu .R, DHARMAVARAM | 500/- |
| 11 | Feb-10 | Jaya Sree, | 500/- |
| 12 | Feb-10 | Srini Baba, CHENNAI | 500/- |
| 13 | Feb-10 | E. Ravinder , RAMAYAMPET, | 500/- |
| 14 | Feb-10 | G.Ramana, Teacher, CHIPURIPALLI | 500/- |
| 15 | Feb-10 | Peddi Maheswara Rao,CHIPURIPALLI | 500/- |
| 16 | Feb-10 | Gottem Ramana , CHIPURIPALLI , | 500/- |
| 17 | Feb-10 | M. Sangameshwara Rao, CHIPURUPALLI | 500/- |
| 18 | Feb-10 | Vankayala Hara Gopal, NARASARAOPET, | 1000/- |
| 19 | Feb-10 | B. Bhagyavathi, | 1000/- |
| 20 | Feb-10 | D. Rukmini Gangaram, | 1000/- |
| 21 | Feb-10 | D. Meher Vijay, | 1000/- |
| 22 | Feb-10 | Teegala Padmaja, Kotha valasa, | 1000/- |
| 23 | Feb-10 | Dr. Kalluri Subramanyam, Hyderabad | 500/- |
| 24. | Feb-10 | S.K. Prasad, Hyderabad | 1000/- |
| | | **TOTAL** | **15,450/-** |

### DONATIONS RECEIVED

| | | | |
|---|---|---|---|
| 1. | Feb-10 | Dr. Geetha Jayaram, Bangalore | 500/- |
| 2. | Feb-10 | B. Krishnaiah, Hyderabad | 1000/- |
| 3. | Feb-10 | An American Baba lover at Meherabad | 50/- |
| 4. | Feb-10 | A Hyderabad Baba lover | 500/- |
| | | **Total** | **2050/-** |





# ప్రభుస్తుతి

### ప్రభుస్తుతి

ఓ పర్వద్విగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు,
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేనివాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతట గలవు,
నీవు అన్నింట నున్నావు
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయలను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాప్తివి,
నీవే అనంత జ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞాన సాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంత గుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహా సాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు **'ఈజద్'** అనబడు
ఏకైక పూజ్యుడవు.